క్లుప్తంగా

నియామకం



నియామక పత్రాలు అందజేస్తూ...

చెన్నూర్: పట్టణంలో బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గురువారం మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీ మోర్చాల అధ్యక్షులను జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆదేశాల మేరకు నియమించినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు జాడి తిరుపతి తెలిపారు. చెన్నూర్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షులుగా ముత్యాల శ్రావణి, బీసీ మోర్చా అధ్యక్షులుగా అడప శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా ధర్మపురి జనార్దన్, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా సిడాం వెంకన్న, మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా గజన్‌ఫర్ అలీలకు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్వర్‌గౌడ్, వెంకటనర్సయ్య, శ్రీపాల్, కమ్మల శ్రీనివాస్, కేవీఎం శ్రీనివాస్, సమ్మయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

లంపీస్కిన్ వ్యాధి సోకిన పశువులకు చికిత్స



చికిత్స అందిస్తున్న డాక్టర్ రాకేష్‌శర్మ

సాక్షి ఎఫెక్ట్..

భీమారం: 'పశువులకు లంపీస్కిన్ వ్యాధి' అనే శీర్షికతో గురువారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి పశుసంవర్థక శాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు పోతనపల్లిలో గురువారం పశువైద్యశిబిరం ఏర్పాటు చేసి లంపీస్కిన్ వ్యాధి సోకిన పశువులకు మండల పశువైద్యాధికారి రాకేశ్ శర్మ చికిత్స అందించారు. ఈ మేరకు డాక్టర్ రాకేష్ శర్మ మాట్లాడుతూ.. లంపీస్కిన్ వ్యాధి సోకిన పశువులను రైతులు వేర్వేరుగా ఉంచి, పశుగ్రాసం అందించాలని లేనిచో అన్ని కలిసి ఉంటే మిగితా వాటికి కూడా సోకే ప్రమాదం ఉందన్నారు. లంపీస్కిన్ నివారణ కోసం చికిత్స అందించడంతో పాటు వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు ఆయన తెలిపారు.

గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్‌పై అవగాహన



మాట్లాడుతున్న లిప్సిక

భీమారం: మండలంలోని బూర్గుపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు డీహెచ్‌ఈడబ్ల్యూ సంస్థ సభ్యులు లిప్సిక మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే స్త్రీ హక్కులతో పాటు వారిపై జరుగుతున్న దాడుల గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ విజయ్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తూ...

మంచిర్యాలక్రైం: మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్యకు మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బురద శ్యాంకుమార్, ఆవుల శ్రీనివాస్, ఉప్పులేటి రామస్వామి, బుడిద తిరుపతి, బరిగెల నవీన్, ఎలకటూరి ఆజు, మాదుగుల పీరయ్య, ఇప్ప రవి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వైద్య శిబిరం

నెన్నెల: కస్తూరిబాగాంధీ పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. జాగ్రత్తలను వివరించారు. సూపర్‌వైజర్ వసుమతి, హెల్త్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, ఫార్మసిస్ట్ నారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవం

- ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పించిన క్రీడాకారులు



మంచిర్యాలఅర్బన్: స్పోర్ట్స్ డే ఆకారంలో విద్యార్థులు

చెన్నూర్: చెన్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురుకృపా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో క్రీడాజ్యోతితో ర్యాలీ నిర్వహించారు. జాతీయ క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో గురుకృపా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి కారెంగుల రామయ్య, పీడీ ఫణిరాజ్, దాసరి మల్లేశ్, క్రీడాకారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి, క్రీడా బాధ్యులు గోపాలకృష్ణ, అధ్యాపకులు మహేష్, రాజయ్య, కనకలక్ష్మి, కుమార్ ,రసూలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కేజీబీవీ విద్యార్థుల ప్రదర్శన

మంచిర్యాలఅర్బన్: స్థానిక కేజీబీవీలో తెలుగు భాషా దినోత్సవం, నేషనల్ స్పోర్ట్స్‌డేను ఘనంగా నిర్వహించారు. స్పోర్ట్స్ డే ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్పెషల్ ఆఫీసర్ స్వప్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

పీడీ, పీఈటీలకు ఆత్మీయ సత్కారం

బెల్లంపల్లి: బెల్లంపల్లికి చెందిన ఇరువురు ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలను గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిలక్‌స్టేడియంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫిజికల్ డైరెక్టర్లుగా పనిచేస్తున్న బెల్లంపల్లికి చెందిన ఎస్.కే. రాజ్‌మహ్మద్, బండి.రవికుమార్, ఎండి.చాంద్‌పాషా, ప్రైవేట్ స్కూల్ పీఈటీ ఎస్.సంతోష్‌కు ఎంఈవో మహేశ్వర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



చెన్నూర్: ర్యాలీ నిర్వహిస్తున్న క్రీడాకారులు



బెల్లంపల్లి: సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ శ్రేణులు

జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్న, అత్యుత్తమ ప్రతిభా కనబరిచిన హైటెక్ సిటీ కాలనీకి చెందిన కాటం రామ్‌కుమార్‌ను ఎక్సైజ్ సీఐ గురువయ్య ఘనంగా సన్మానించారు.

భీమిని: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమిని, కన్నెపల్లి మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ద్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు క్రీడలు విద్యార్థులతో ఆడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్రీడాకారులు బెల్లం శ్రీనివాస్, దుబ్బశ్రీనివాస్, కుమార్, బోయిని శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



ప్రసంగిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాలఅర్బన్: విద్యార్థులు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. స్థానిక కేంద్రీయ విద్యాలయంలో గురువారం స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని ఇన్వెస్టిచర్ వేడుక (విద్యార్థుల కౌన్సిల్) నిర్వహించారు. నాయకత్వం లక్షణాలున్నా విద్యార్థులకు స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, కల్చరల్, స్పోర్ట్స్‌లో బాలబాలికలకు 33మందికి బ్యాడ్జీలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకుడిని తన కర్తవ్యాన్ని నెరవేర్చకుండా పరిస్థితులు ఆపలేవన్నారు. నాయకుడు ఇచ్చిన బాధ్యతపై మక్కువ కలిగి ఉండాలన్నారు. నూతనంగా నియమితులైన పాఠశాల కౌన్సిల్ సభ్యులను అభినందించారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొన్నారు.

భీమారం: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నతపాఠశాలలో క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి హెడ్మాస్టర్ విక్రమ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఈటీ మారయ్యని శాలువా కప్పి సన్మానించారు.

దండేపల్లి: మండలంలోని వెల్గనూర్, గుడిరేవు జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని రామునిచెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. షటిల్ క్రీడా విభాగంలో



భీమారం: నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం విక్రమ్



మంచిర్యాలక్రైం: ఉత్తమ క్రీడాకారున్ని సన్మానిస్తూ..



దండేపల్లి: వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో...



భీమిని: విద్యార్థులతో మాట్లాడుతున్న హెచ్‌ఎం

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మందమర్రిరూరల్: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో గురువారం సీతారామ కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయంలోకి నూతనంగా సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను తీసుకొచ్చిన సందర్భంగా ఈ వేడుక నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు గోవర్ధనగిరి అనంతాచార్యులు, అర్చకులు నర్సింహాచార్యులు, కృష్ణకాంతాచార్యులు కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తులు

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అధ్యయన కేంద్ర సమన్వయకర్త బుర్ర అశోక్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ ఇంటర్ ద్వారా విద్యాభ్యాసం చేసిన అభ్యర్థులు పై కోర్సులకు, చదువులకు అవకాశం ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 98496 81590 నంబరుకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు.

'విధుల నుంచి తొలగించాలి'

మంచిర్యాలఅర్బన్: జిల్లా వ్యాప్తంగా ఎస్టీ సంక్షేమ బదిలీలలో అనేక అవకతవకలు, అక్రమాలు జరుగుతున్న విషయంపై ఐటీడీఏ పీవోకు తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో వార్డెన్లు, హెచ్‌ఎంలు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా ఇష్టానురాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

తెలుగు భాషా దినోత్సవం

దండేపల్లి: మండలంలోని పలు పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమయస్ఫూర్తితో అగ్నిప్రమాదాల నివారణ



యంత్రం వాడే విధానం వివరిస్తున్న ఫైర్ అధికారి

జన్నారం: సమయస్ఫూర్తి, అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల భారీ నుంచి బయటపడటమే కాకుండా, అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడొచ్చని జన్నారం ఫైర్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అగ్ని ప్రమాదాలు, నీటి ప్రమాదాలు, సీపీఆర్ పై విద్యార్థులకు సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. సిలిండర్ లీకేజీతో మంటలు వ్యాపిస్తే ఎలా కంట్రోల్ చేయొచ్చని, అదే విధంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా సమయస్ఫూర్తితో వ్యవహరించాలో తెలియజేశారు. గుండె నొప్పి వచ్చినప్పుడు సీపీఆర్ ద్వారా ప్రాణాలను బతికించవచ్చని, సీపీఆర్ చేసే విధానంపై విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కట్ట రాజమౌళి, ఉపాధ్యాయ సిబ్బంది ఫైర్ అధికారిని సన్మానించారు. కార్యక్రమంలో పీడీ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

గుంతలు పూడ్చాలని ఆదివాసీల ధర్నా



కొండాపూర్‌లో ధర్నా చేస్తున్న ఆదివాసీలు

కాసిపేట: మండలంలోని కొండాపూర్ యాప ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని గురువారం ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలిపారు. వర్షపు నీరు డ్రెయినేజీ నుంచి వెళ్లకుండా కొంతమంది డ్రెయినేజీలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేయడంతో వర్షపు నీరు రోడ్డుపై నిలిచి గుంతలతో చెరువును తలపిస్తుందన్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించనట్లైతే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు. దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు ఆదివాసీలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలపడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో నాయక్‌పోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, సామాజిక చైతన్య వేదిక సలహాదారుడు మద్దివేణి చిన్నభీమయ్య, సామాజిక చైతన్య వేదిక మండల అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ఆదివాసీ సేన మండల గౌరవ అధ్యక్షుడు మడావి గంగారాం, మండల అధ్యక్షుడు మడావి వెంకటేష్, నాయకులు సిడాం శంకర్, సిడాం రాందాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదం చేయండి



చెన్నూర్: మాట్లాడుతున్న సీపీఐ నాయకులు



లక్సెట్టిపేట: ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు

చెన్నూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 2న మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మూడు సార్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల కు చేసిందేమి లేదన్నారు. పేద ప్రజలు, చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతుంటే కార్పొరేట్ శక్తులకు బ్యాంక్ రుణాలను మాఫీ చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. రైతులకు బేషరతుగా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి మిట్టపల్లి పౌల్, మండల కార్యదర్శి నెన్నల సమ్మయ్య, జిల్లా సమితి సభ్యులు అందె సత్యం, నాయకులు బడికెల మధునయ్య, ఎదర్ల శంకర్, సిరికొండ రాజమల్లు, చిన్న శంకర్, మహేశ్, అంజన్న, సాజిద్ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మండలంలోని దొడపల్లిలో గురువారం ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి రెండు రోజుల పాటు సీపీఐ ఆధ్వర్యంలో అధికారులకు మెమోరండం ఇవ్వనున్నట్లు, నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మేకల దాసు, లింగం రవి, మండల నాయకులు రమణారెడ్డి, దేవన్న, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రుణమాఫీ కాని వారి వివరాల సేకరణ

భీమిని/జన్నారం: రూ.2లక్షల రుణమాఫీ కాని వారి నుంచి రుణమాఫీ కుటుంబ నిర్ధారణ పత్రాలను గురువారం వ్యవసాయాధికారులు సేకరించారు. భీమిని, కన్నెపల్లి, జన్నారం మండలాల్లో ఏఈవోలు రుణమాఫీ కాని వారి వివరాలు సేకరించారు. కార్యక్రమాల్లో భీమినిలోల ఏడీఏ సురేఖ, ఏఈవో సంతోష్, కార్యదర్శి తిరుపతి, జన్నారంలో వ్యవసాయ అధికారి సంగీత, ఏఈవో అక్రముల్లా, రైతులు పాల్గొన్నారు.

వేమనపల్లిలో భారీ వర్షం

వేమనపల్లి: మండల కేంద్రంలో గురువారం కుండపోత వర్షం కురిసింది. ఉరుములతో కూడిన వర్షం కురవడంతో ఇళ్లకే పరిమితమయ్యారు.

'న్యాయమే గెలిపించింది'

మంచిర్యాలక్రైం: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 165రోజులు తిహార్ జైలు జీవితం పోరాటం చేసి చివరికు న్యాయమే గెలిచిందని స్థానిక బీఆర్ఎస్ యువ నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు అన్నారు. కవిత బెయిల్‌పై విడుదల అయిన సందర్భంగా గురువారం ఆయన ఆమె నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పుస్తకసామగ్రి అందజేత

మంచిర్యాలఅర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, స్టేషన్‌రోడ్ స్కూల్ విద్యార్థులకు కరుణారథం చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పుస్తక సామగ్రిని అందజేశారు. ట్రస్టు సభ్యురాలు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 100మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగు, నోటుపుస్తకాలు, షూలు, కంపాక్స్ బాక్స్‌లను ప్రిన్సిపాల్ సుధా అందజేశారు.

కుట్టు మిషన్‌ల పంపిణీ

కాసిపేట: మండలంలోని సొముగూడ, కోమటిచేను పరిధిలో ఔట్‌రిచ్ మ్యాప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు.

ఆర్థిక సాయం అందజేత

దండేపల్లి: మండలంలోని కొండాపూర్‌కు చెందిన గంధం చరణ్ ఇటీవల గోదావరి నదిలో పడి మృతి చెందాడు. అతడిది పేద కుటుంబం కావడంతో గ్రామస్తులు పోగు చేసిన రూ.30,400 ఆర్థిక సాయాన్ని మృతుడి తల్లికి గురువారం అందజేశారు.

ఆస్నాదలో వైద్యశిబిరం

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఆస్నాద గ్రామంలో అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 112మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

కరెంట్ పోయిందా.. కట్టెతో కొట్టాల్సిందే..

- గాలి వీచినా.. చినుకు రాలినా విద్యుత్ సరఫరాలో అంతరాయం
- అధికారులకు చెప్పినా పట్టించుకోని వైనం
- గ్రామస్తులు కట్టెలతో కదిలిస్తేనే ఆ రోజు కరెంట్ సరఫరా





కర్రతో ట్రాన్స్‌ఫార్మర్ ఫీజులను కదిలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కుబిడె వెంకటేశం

వేమనపల్లి: గాలి వీచినా.. చినుకు రాలినా ఆ ఊళ్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు వెళ్లి గ్రామస్తులే కట్టె, వెదురు బొంగు పట్టుకెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ ఫీజులను కదిలిస్తే మళ్లీ కరెంట్ వస్తుంది. ఏమైనా ప్రమాదం జరిగితే ఎలా అనుకుంటున్నారా? తప్పదు మరీ సుంపుటం గ్రామంలో 15రోజులుగా ఇదే పరిస్థితి. ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక సమస్యతో కొద్దిపాటిగా మంటలు లేస్తున్నాయి. గాలి వీచినా, చినుకు వచ్చినా గ్రామానికి కరెంట్ సరఫరా ఆగిపోతుండటంతో గ్రామస్తులు ట్రాన్స్‌కో ఏఈ, విద్యుత్ సిబ్బందికి చెప్పినా పట్టించుకునే వారు లేరు. గురువారం ఇదే పరిస్థితి నెలకొనడంతో స్థానికుడైన మండల పీఏసీఎస్ చైర్మన్ కుబిడె వెంకటేశం కర్రతో కదిలించి గ్రామానికి సప్‌లై తెచ్చాడు. ఏదైనా ప్రమాదం జరగకముందే ట్రాన్స్‌కో సిబ్బంది స్పందించి మరమ్మతు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.


ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

మంచిర్యాలఅర్బన్: స్థానిక మిమ్స్ ప్రైమరీ స్కూల్‌లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాసరాజు, శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్ శాంత తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన చెరువులను కాపాడాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలో కబ్జాలకు గురైన చెరువులను కాపాడాలంటూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని సాయికుంట చెరువు, తిలక్‌నగర్ చెరువు, పోచమ్మ చెరువు, రాముని చెరువు కబ్జాకు గురయ్యాయని, వాటిని కాపాడాలన్నారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి కబ్జాకు గురైన చెరువులకు పూర్వ వైభవం తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జుమ్మిడి గోపాల్, ఎస్‌కే సల్మాన్‌పాషా, నితీష్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.